# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 21, అక్టోబరు, 2014

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్‌ను నియమిస్తూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మంగళవారం నిర్ణయం తీసుకున్నారు. ముగ్గురు సభ్యుల కమీషన్ త్వరలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తుంది. కమీషన్ ఛైర్‌పర్సన్‌గా ఆదిలాబాద్ జిల్లా అసిఫాబాద్‌కు చెందిన ఇస్మాయిల్ అలీ ఖాన్‌ను నియమించారు. అలీఖాన్ ప్రస్తుతం బీహార్ స్టేట్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ సభ్యునిగా పనిచేస్తున్నారు. గతంలో ప్లానింగ్ కమీషన్ మెంబర్‌గా పనిచేశారు. ఈఆర్‌సి సభ్యులుగా ఎల్.మనోహర్‌రెడ్డి, హెచ్.శ్రీనివాసులును నియమిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మనోహర్‌రెడ్డి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఈఆర్‌సి డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. గతంలో ట్రాన్స్‌కో సిఇగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాసులు ప్రస్తుతం అమెరికాకు చెందిన డెలాయిట్ కంపెనీకి సలహాదారుడిగా పనిచేస్తున్నారు. గతంలో ఇన్‌కంట్యాక్స్ కమీషనర్‌గా పనిచేశారు.

---

సిపిఆర్ఓ టు సిఎం